# "తిరుగులేని జోస్యం!"

రచయిత: "శ్రీ సాయి శ్రీ"

"పెండ్లి అయి సంవత్సరం అయినా వెధవ బ్రతుకు మనకింకా అది - అదే! కా.... కాలేదు. బ్రాహ్మణ కులాల్లో ఉదయం కల్యాణం, రాత్రికి శోభనం జరగదాయె! ముహూర్తం కుదరదాయె ఎన్ని రోజులకైనా! కర్మకాకపోతే ఈ మద్రాసులో ఉద్యోగం వెలగబెడుతూ, హోటళ్లో సాంబారుసాదం తిని, చీపురుపుల్లల బ్రేణిలో అగ్రతాంబూలం పుచ్చుకుంది శరీరం!"

"తల్లిదండ్రులు పల్లె వదిలిరారైరి. భార్య కాపరానికి రావయ్యె! అరే భగవాన్! అన్నీ జబాబులేని ప్రశ్నలే!!"

తల పట్టుకొని కూర్చున్నాడు శేఖర్. ఆ రోజు ఆదివారం! ఆలోచనకు మూలం! 10 గంటల సినిమా కెళ్లివచ్చేసరికి మధ్యాహ్నం ఒంటిగంటైంది. హోటల్లోని అడుగు బొడుగు అన్నం కూర గతికి బయట పడేశాడు శరీరాన్ని శేఖర్. శాంతి వచ్చేటట్లుంది కూడా!

కాళ్ళీడ్చుకుంటూ ఇంటికొచ్చి వాలుకుర్చీలో చతికిలపడి ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరై పోయాడు. ఎన్ని రోజు లిలా ఏడ్వాలో తెలీ లేదతనికి. ఆలోచనలతో అతనికి అమృతాంజనపు అవసరం కల్గింది కూడా, వాటికి కల్ప వృక్షమో యనదగు సిగరెట్లు కొంచెం ఉపశమనం చేకూరుస్తున్నాయి! కాపరం పెడ్తామని ఇల్లు కూడా తీసాడు....కాని....కాని....

"జోస్యం....జోస్యం....ఏం బాబూ జోస్యం చెప్పించుకుంటారా? అయ్యగారు! మంచి అదృష్టకాలం....చిన్నదాన్ని గురించి చెప్పు బుచ్చుకున్నారు...."కళ్ళు మూసుకొని వేసే బాణం!

శేఖరు ఆలోచనల్లో నుంచి తేలి, కళ్ళు తెర్చాడు. ఎదురుగ్గా ముప్ఫైఏండ్లలోపు స్త్రీ, ఒక చేతిలో జానెడు ఇత్తడిబట్టువేసివున్న నల్లని బ్రేలెడు మందంగా వున్న కర్ర, ఇంకో చేతిలో చిన్న జంగుడ డబ్బా, నొసట కాని అంత ఎఱ్ఱటి కుంకుమబొట్టు, సన్నగా దువ్వి వెలిముడి వేసిన జుట్టు, మొనతేలిన ముక్కు, చలాకైన చారెడు కళ్ళు, ముడిపడిన కనుబొమ్మలు, నున్నని బంగినపల్లి మామిడిపండు లాంటి బుగ్గలు, సరసమైన సొగసైన పెదిమలు చక్కని పలు వరస, చుబుకం మీద పచ్చబొట్టు నక్షత్రం తీరుగా వున్నాయి! అన్నిటిని మించిపోవాలని ఉవ్విళ్ళూరుతున్న ఆమె వక్షోవైభవం తెల్లని జాకెట్టులో యిమిడివుండలేక........సరిబెళుండా బయటికి కురమి చూస్తున్నది. జాకెట్టుకు, నడుముకు వున్న మధ్యదూరం ఎక్కువ అవటంవల్ల కనిపింతే ఆకర్షణ తట్టుకోవటం నరుడికి సాధ్యంగాని విశేషం! వానరునకు అంతే!

"ఏం బాబయ్యా? అలా చూస్తారూ?.... చిన్నది త్వరలోనే చెంతచేరుకుంది!....దిగులెందుకు....అన్ని చెప్తా.... జోస్యం.... చేయి చూపండి....చెప్తా...."అంటూ కలుకు బాణం లాంటి ఒక నవ్వు పువ్వు విసురుతూ లోపలికి రానే వచ్చిందామె.

"నాకు జోస్యం....వద్దు...." అని అనబోయి ఆమె కళ్ళలోని తళుకు చూచి ఆ మాట అనలేకపోయి, అనకుండా వుండలేక ఏదో గొణిగాడు. అందాన్ని చూచితత్తరపడనివాడెవ్వడు?

"బాబుగారి బంగారు చెయ్యి ఇవ్వండి" అంటూ చేతిలోని చిన్న కర్రతో, తన కుడి చేతిని అవలీలగా ఇవతలకు లాగి, రేఖలను పరిశీలిస్తున్న సంగతి కూడా అతనికి తెలీదు. ఆమెలోని ఏదో ఒక ఆకర్షణ అతన్ని మత్తులో పడేసింది. ప్రపంచమే అంత!

ఆమె ఏం చెప్తుందో కూడా అతనికి తెలీదు. ఏదో రాగయుక్తంగా చెప్తుంది. ఆఖరులో "నా జోస్యానికి తిరుగులేదు...."అంటుండగా, వెంటనే శేఖర్ "అది సరే నేనేం ఆలోచిస్తున్నానో చెప్పు.. .అది ఎప్పుడు జరుగుతుందో." అని మెలికలు తిరిగాడు సిగ్గుతో. ఇప్పుడు స్త్రీ పాత్రేకాదు సిగ్గు!

"అదీ బాబయ్యా! అదెంత? ఎప్పు తను కుంటే అప్పుడౌతుంది!....ఒంటిగా బాబయ్యా ఏం తలుస్తరు?...చిన్నది నరసన చేరుతుంది....ఒకటి....రెండు....రెండువారాల్లో."

"నిజంగానా?" అన్నాడు. ఆ బాణానికి చిత్తుకాని వాడెవరు?" ఓసీ! నా జోస్యానికి తిరుగులేదు...."అన్నదామె. శేఖరుకు ఎగిరి గంతేసినంత పనైంది. జేబులో నుంచి అర్థరూపాయ తీస్తుండగా రూపాయినోటు క్రింద పడింది.

"ధర్మప్రభువులు' చేయి దాగదు! అయ్యో కోరిక యీడేరుతుంది త్వరలో...."అంటూ ఒక చిరునవ్వు నవ్వి, శేఖర్ ఆ రూపాయ తీసేలోపల, ఆమె చేతిలోకి తీసుకుంది. అదే సమయంలో ఆమె చెక్కిళ్ళు అతని నోటికి తగలటంవల్ల శేఖర్‌వంట్లో ఏదో విద్యుల్లత అల్లుకుంది క్షణంలో చేతిలోని అర్ధరూపాయి కాసు కూడా ఆమె చేతిలో పడేశాడు తనకు తెలీకుండానే! నక్కను తొక్కి వచ్చిందామె!

"మంచి మందుంది బాబయ్యా! తాకిస్తే దూకొస్తాదిచిన్నది" అంటూ చేతిలోని డబ్బాలో నుంచి ఏదో నల్లని మూలిక తీసింది!

"అబ్బే! నాకేం వద్దు!"

"ఉత్తభయస్తులు! కాని ఇవ్వక్కర్లేదు దీనికి. ఉపయోగిస్తే తెలుస్తుంది మందుపస! అనక డబ్బిలిస్తురుగాని...."చవుక బేరం!

ఎప్పుడు అతని చేతిలో మూలికను తోసేసింది ఆమె. ఒక్కసారి ఏ చిన్నదాన్నైనా, దీన్ని చేతిలో వుంచుకొని తాకండి! ఇంకేముంది? కుక్కలాగ వెంటపడుద్దోలేదో... నాది నికార్సైనమందు...."

నోరు తెర్చుకొని వింటున్న శేఖర్‌కు ఒక ఆలోచన వచ్చింది హఠాత్తుగా. "అంత గుణముందా దీంట్లో?" అన్నాడు కొంచెం హాస్యంగానే!

"మరే! కత్తిలేని అసలు మళయాళ మూలిక! ఐదు రూపాయిలిచ్చినా దొరకదు ఇది....బాగా పనిచేస్తెనే డబ్బులివ్వండి!.... భయంలేదు...."అన్నది జోస్యురాలు కళ్ళు మిలమిల లాడిస్తూ.

"ఈ చుట్టుప్రక్కల ఎవ్వరూ మంచి యువతులులేరే పరీక్షించటానికి...."అన్నాడు శేఖరు ఆలోచిస్తూ.

"లేరూ....?" అందామె వయ్యారంగా వళ్లు అంతా విరుచుకొని ఆవలిస్తూ. రసపట్టులోకి దిగింది!

అవకాశం జారవిడుచుకోకుండా 'పోనీయి! నిన్ను తాకితే గుణం కనిపిస్తుందా?" అన్నాడు శేఖర్ కొంచెం లేస్తూ. ధైర్యం పుంజుకుంది!

"అయ్యో! బాబయ్యగారు! అంత పని చేయకండి!....అది చాల పవరున్నమందు... దాని ముందు నేనెంత...."అన్నది ఇంకో వేడి నవ్వునవ్వి, తన వక్షస్థలాన్ని రెండు చేతులతో కప్పుకుంటూ భయంగా! ఉత్తనటన!

శేఖర్ ఆమె చేయి పట్టుకున్నాడు. మూలిక తన ప్రభావాన్ని చూపించిందెమో!

*   *   *

సాయంత్రం అయిదింటికి జోస్యురాలు బయటికి నడిచింది 5 రూపాయల నోటు డబ్బాలో పెట్టుకొని, విలాసంగా!

రాత్రిభోజనానికెళ్లేటప్పుడు పర్సు చూచుకుంటే దానిలో ఒక పది రూపాయలనోటు ఒక 5 రూపాలనోటు కనిపించలేదు. "తెలిసి 6½ రూపాయలు, తెలేకుండా 15 రూపాయలు ఖరంచేసింది జోస్యురాలి జోస్యం!" అనుకున్నాడు శేఖరు తలగీక్కుంటూ, ఆ మధురక్షణాలు తల్చుకుంటూ. ★